# రాబందు

"వసుమర్తి"

ఆనాడే రామన్న గుడిసె వెన్నుమీద రాబందు వాలింది. బంధువులంతా భయపడ్డారు.

భయమెందుకు. బంధువులకందరికన్నా నేను బంధువుని, శ్రీరామచంద్రమూర్తి వంటివారికి సహాయ్యపడిన ఉత్తమోత్తమబంధువుని, నేను రాబంధుని" అని అంటుంది.

ఆ బంధుత్వం కాగితంమీద నల్లటక్షరాలతో ముద్రింపవలసినంత ఘాఢమైపోయింది రామన్నకి.

ఆ బంధుత్వం, ఆకారుణ్యం, ఆదాక్షిణ్యం, క్రియారూపవ్యక్తీకరణమొందకుండా ఉంటే, రామన్నకి 'ఇంత'తిండిలేకపోయిఉండును, సూరికి నారన్నకి పెళ్ళికాకపోయిఉండును.

నారన్నకి సూరంటే ఎంతోవలపు. నారన్నని సూరిచూస్తే ఒళ్ళు మరిచిపోతుంది. వాళ్ళిద్దరికి తన మునిలికాలంలో, కొడుకుని ఒక ఇంటివాణ్ని చేయాలీ అనేబాధ్యతనీ, ముచ్చటనీ, రామన్న తీర్చుకున్నాడు.

ఆ ఏటిపచ్చని పైరులో సూరి ఒళ్ళువంచి పని చేస్తూఉంటే, పంటిపలంతి గౌరీదేవి అవతరించి తనపొలాల్లో పనిచేస్తున్నట్టుగా రామన్న మురిసి పోయేడు.

నారన్న ఆనందానికి మేరలేదు.

కోడిగూసేవేళకి అతికష్టంమీద, ఆ బిగి కౌగిల్లోంచి బైటకువచ్చి, కళ్లానికి పయనమై, చొప్పమారుస్తూ, సూర్యోదయంబవ దగ్గరమంచీ ఆ పీరెండలో పావురాయి పిట్టలాగు, అందాల హంసలాగు, సూరొచ్చే మడుగుల్ని తిరిగే మడి గట్టు దారివేపు, 'ఎప్పుడువస్తుంది' అని ఎదురు చూస్తూఉండేవాడు నారన్న.

సూరి ఆ ఘడియవియోగానికే ఎంతోబాధ పొందేది 'కాలం వృథాఐపోతుందే అని.' ఎప్పుడు సూర్యోదయం ఔతుంది, ఎప్పుడు మామతోచెప్పి కళ్లానికి చల్దిపట్టుకవెళ్తానా' అని ఉవ్విళ్లూరేది, సరాగులకి క్షణక్షణ మధురిమాలు! కంతువినోదాత్మకాలు!!

సూరి దరవో సంతో కళ్ళంలోకిరాగానే, మోహినీదేవి అమృతబాండాన్ని, తెచ్చి, అందిచ్చినట్టుగా, అనిర్వచనీయమైన ఆనందంతో, సంతృప్తితో, అభిమానంతో, చల్దిని అందుకునే వాడు. ఇంక అక్కడివారి కులుకులు, నవ్వులు- చిరుగంటలు మ్రోగేవి. జేగండలు వాగేవి—అదో ప్రపంచం—గడ్డికుప్పలు, గడ్డిచొప్ప, మంచి ఎదురుగా చొప్ప నూర్చే ఎడ్లు చూస్తూ విస్తుపోయేవి వాళ్ళ అన్యోన్యతకి.

ఇలా రెండుపంటలు పండినై.

రామన్నకి జబ్బుచేసింది. నారన్న ఏదో నాటు వైద్యుణ్ణి పిలిచేడు. కాని జ్వరం వైద్యుడిచేతి లోకి రాలేదు. నారన్న చాలా కంగారు పడ్డాడు. సూరి లేత మనస్సు దిగులుపొందింది.

ఆనాడు రాత్రి, తిన్నగా గడిచేటట్టులేదు. రామన్నకి గురకఎక్కువైంది. కొంచెం సంధిలో పడ్డాడు. ఎప్పుడూ—సేటు, అతనికి అప్పు ఈ రెండే అతని మనస్సుని ఆక్రమించుకున్నాయి. పలవరింతలు అధికమైనాయి. నారన్నకి ఏమీ అర్థంకాలేదు. వైద్యుణ్ణి పిలిచేడు. వైద్యుడు సహజంగా విచారాన్ని ముఖంలోన టింపించ జేసేడు.

రామన్నకి కాళ్లూ చేతులూ చల్లబడ్డాయి. నుర గలు గ్రక్కుతున్నాడు. ఆవచ్చే నురగల్ని నారన్న తుడుస్తున్నాడు కాని ఏం లాభం? కమ్ముకవస్తున్న శ్లేష్మంలోపడి రామన్న ప్రాణం కొట్లాడుతుంది. ఒక్కసారి గుండెల్లోఉన్న ఆశ్లేష్మంతో ప్రాణం కూడా వచ్చేసింది. దానితోసరి—

రామన్న ప్రాణాలుపోగానే గుడిసె వెన్నుమీద రాబంధు వాలింది.

పిచ్చిహిందువులు! రాబందంటే సదభిప్రాయం! ఆనాడు సీతామ్మవారికి సహాయం చేసిందట! అందుకే రామబంధువైన రాబందు అందరికి బంధువట!

నిజంగా రాబందుకి కావలసినది మానవరక్తం మస్తిష్కం, తద్భక్షణ్ణ.

అల్లాంటి శత్రువుకి రాబందని చల్లటిపేరు! ఇంగ్లీషులో దానికి వల్చర్ అంటారు. 'వల్చర్' ఆపేరులో ఎంత అసహ్యత, క్రోధం, జుగుప్స. ఉందో!

అలిఖిత పూర్వక సంబంధబంధువుయొక్క బంధుత్వం, ఈనాడు బద్దలైపోయింది. 'అసలు' సఖ్యనికి 'వడ్డీ' రక్తం, మస్తిష్కం, ఎముకల్లో చమురు.

ఇన్నాళ్ళూ రామన్న, పరువు మర్యాదాల్ని, 'అవడ్డీ' ఇచ్చి కొనుక్కున్నాడు. ఈనాడు చచ్చిన రామన్నా, బ్రతికున్న నారన్నా ఆపరువు నిలబెట్టుకోలేకపోయేరు,

రామన్న ప్రాణాలుపోగానే గుడిసె వెన్నుమీద రాబందువాలింది. రామన్న శవాన్ని విడవనంటుంది. 'అసలు' 'వృద్ధులు' శవాన్ని అడిగి పుచ్చుకుంటుందిట!

మాయంటీ మాయ!